క్లుప్తంగా

బాలిక అదృశ్యం

మల్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 ఏళ్ల బాలిక అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. అల్లిపురం అమ్మవారి వీధిలో తల్లి దండ్రులతో కలిసి నివసిస్తున్న బెహరా రేష్మ జ్ఞానాపురంలోని ఓ ఎయిడెడ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. ఈ నెల 18న రోజూ మాదిరి స్కూల్‌కు వెళ్లిన రేష్మ.. తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు అంతటా వెతి కినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం రాత్రి కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో తల్లి బెహరా కనకమహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో హెడ్ కానిస్టే బుల్ నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేపట్టారు. బాలిక 5 అడుగుల ఎత్తు, తెలుపు రంగు ఛాయ కలిగి ఉంది. అదృశ్యమైన సమయంలో స్కూల్ డ్రెస్‌లో బ్యాగుతో ఉంది. రేష్మ సమాచారం తెలి సిన వారు ఐదో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ


క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి అమ్మవారు

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహిం చారు. ఉదయం 8 నుంచి 9 గం టల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు అమ్మవా రికి సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు.

21న పౌర్ణమి పూజలు


రమాసహిత సత్యనారాయణస్వామి

దాబాగార్డెన్స్ : ఇసుకకొండ (బాబాజీకొండ)పై వెలసిన రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో 21న గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో టి. రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చ కుడు పి. నరసింహాచార్యులు నేతృత్వంలో పూజలు జరుగుతాయని, భక్తులు వ్రతాల్లో పాల్గొని సత్యదేవుని ఆశీస్సులు పొందాలన్నారు.

రైల్వే కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికల బరిలో గోవిందరావు


గోవిందరావు

తాటిచెట్లపాలెం: రైల్వే కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో డెలిగేట్‌గా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఐఎన్‌టీయూసీ విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ జి.గోవిందరావు ఓ ప్రకటనలో కోరారు. వాల్తేర్ డివిజన్‌లో ట్రాక్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తూ 38 సార్లు రక్త దానం చేయడంతో పాటు పేద కార్మికులకు ఎంతో సహాయం చేశానని పేర్కొన్నారు. ఈ నెల 24న జరగనున్న ఎన్నికల్లో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ సహకారంతో డెలిగేట్‌గా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు. రైల్వే కార్మికులు, ఉద్యోగులు 2వ నంబర్‌పై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పాతనగరం.. జలదిగ్బంధం


టౌన్ కొత్తరోడ్డుపై ప్రవహిస్తున్న వర్షం నీరు


నీట మునిగిన ఇందిరా మున్సిపల్ స్టేడియం రోడ్డు


జలమయమైన వెలంపేట పోస్టాఫీసు ప్రాంతం

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రక టించింది. అన్నట్లుగానే గత రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న వర్షాలకు పాతనగరంలోని చాలా ప్రాంతాలు జల మయం అయ్యాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన చిలకపేట, రామకృష్ణా నగర్, ప్రసాద్‌గార్డెన్స్, వెలంపేట, లక్ష్మీనగర్ వంటి ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షం నీరు చేరిపోయి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఇంట్లో చేరిన వర్షం నీటిని తోడి బయట పారబోశారు. ఇల్లంతా నీరు చేరి మసిలేందుకు వీలు కాక ఇబ్బందులకు గురయ్యారు.


చెరువులా మారిన సీబీఎం పాఠశాల ప్రాంతం


చెరువును తలపిస్తున్న వన్‌టౌన్ ప్రధాన రహదారి

- చెరువులను తలపిస్తున్న రోడ్లు
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న స్థానికులు

జగదాంబ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పాతనగరంలోని రహదారులన్నీ జలదిగ్బంధం అయ్యాయి. చినుకు పడితే చెరువును తలపించే పాతనగరంలో గురువారం నుంచి కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ మురుకుల లోతు నీళ్లతో నిండిపోయాయి. దీంతో జనజీవనం స్తంభించిపో యింది. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని విధంగా వన్‌టౌన్ ప్రధాన రహదారి, పూర్ణా మార్కెట్, బౌడారా రోడ్డు, రామకృష్ణా జంక్షన్, 75 ఫీట్ రోడ్డు, జనతా బజార్‌రోడ్డు, వెలంపేట, ఆర్‌ఆర్‌ఎం రోడ్డు, ప్రసాద్‌గార్డెన్స్, మున్సిపల్ స్టేడియం రోడ్డు, పోర్టు ప్రధాన గేటు నుంచి టౌన్ కొత్తరోడ్డు వరకు రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ప్రసాద్‌గార్డెన్స్‌లో ఇళ్లలోకి వర్షం నీళ్లు వెళ్లిపోవడం తో స్థానికులు నానా అగచాట్లు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలైన చిలకపేట, రామకృష్ణా నగర్, ప్రసాద్‌గార్డెన్స్, వెలంపేట, లక్ష్మీనగర్ వంటి ప్రాం తాల్లో కూడా వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళ్లిపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వర్షా నికి యూజీడీ మ్యాన్‌హోల్స్, కాలువలు, గెడ్డలు పొంగిపొర్లాయి. దీంతో జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహం జరగని చోట చెత్త, అడ్డంకులను తొలగించి నీరు ప్రవహించే ఏర్పాటు చేయటంతో రహదారులపై నీరు కాలువల ద్వారా కెనాల్ వైపు ప్రవహించింది. దీంతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినట్లు అయింది.

ఆగని వానతో అగచాట్లు..

అల్లిపురం : అల్పపీడనం కారణంగా గురువారం నుంచి వర్షం పడుతోంది. వర్షం కారణంగా గెడ్డలు పొంగి పొర్లాయి. వీధి కాలువలు పొర్లడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడు తున్నారు. మరో రెండు రోజులు అల్పపీడనం కొన సాగుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రక టించడంతో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు.


ప్రసాద్‌గార్డెన్స్‌లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు


గొడుగు రక్షణలో వెళ్తున్న మహిళలు

జోరుగా అడల్ట్ బీసీజీ టీకాలు


బీసీజీ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

అల్లిపురం : అడల్ట్ బీసీజీ టీకాల కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. 33వ వార్డు కుమ్మరవీధి సచివాలయం పరిధిలో అడల్ట్ బీసీజీ టీకాల కార్య క్రమం చేపట్టారు. ముఖ్యంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు ఈ టీకాలు వేసుకోవాలని వైద్యసిబ్బంది సూచించారు. 60 సంవత్సరాలు పైబడిన వారు కూడా తప్పకుండా టీకాలు వేసుకో వాలని తెలిపారు. గుండెజబ్బులు ఉన్నవారు వీటిని వేసుకోరాదన్నారు. వార్డు వైఎస్సార్‌సీపీ నాయ కుడు పచ్చిరిపల్లి రాము అమ్మవారి వీధి, కుమ్మరవీ ధిలోని స్థానికులకు బీసీజీ టీకాలపై అవగాహన కల్పించి వారికి టీకాలు వేయించారు.

నేడు గురు పౌర్ణమి వేడుకలు


శ్రీ షిర్డీ సాయిబాబా

అల్లిపురం : రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవస్థానం ఆవరణలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో జీవీ రమాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో సాయిబాబాకు అన్నాభిషేకం, అలంక రణ, హారతి, అన్నప్రసాద వితరణ జరుగుతుం దన్నారు. సాయంత్రం బాబా తిరువీధి, భజన కార్యక్రమాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

డ్రైవర్లకు ఉరితాడు వంటి చట్టాలను రద్దు చేయాలి


సదస్సులో మాట్లాడుతున్న ముజాఫర్

దాబాగార్డెన్స్ : డ్రైవర్లకు ఉరితాడు వంటి చట్టాలను రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐతో కూడిన సం క్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐఆర్‌టీడ బ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజాఫర్, ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె. సత్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు రవాణా డ్రైవర్లకు వర్తించేలా ఏర్పాటు చేసిన మోటార్ ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జీవో 21ని రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు, సెంక్షన్ 106 (1 అండ్ 2) రద్దు చేయాలంటూ శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు శంకర్, విశాఖ జిల్లా మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బి. జగన్, అధ్యక్షుడు శివ, కార్యదర్శి అప్పలరాజు సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రోడ్డు రవాణా డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ఆయా సెక్షన్లు, చట్టాలు రద్దు చేయాల న్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డ్రైవర్లకు ఉరి తాడు బిగించేలా గత ఏడాది డిసెంబర్ 21న చట్టాలు తీసుకువచ్చిందన్నారు. గతంలో ప్రమాదా నికి డ్రైవర్ కారణమైతే గరిష్టంగా రెండేళ్ల శిక్ష ఉండే దని, ఇప్పుడు మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం పదేళ్ల జైలు, రూ.7 లక్షల జరిమానా విధిం చేలా నిబంధనలు తయారు చేశారన్నారు. ఇప్పటి వరకు ప్రమాదాలు జరిగిన వెంటనే స్టేషన్ బెయిల్ తీసుకునే అవకాశం ఉండేదని, కొత్త చట్టంలోని నిబంధనల వల్ల బెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ప్రమాదానికి గురైన వారికి ఉచిత వైద్య సదుపాయం ప్రభుత్వమే భరించాలని, చని పోయిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వా లని, 60 ఏళ్లు దాటిన డ్రైవర్లకు రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు


సర్టిఫికెట్లతో ఐటీఐ విద్యార్థులు

పెదగంట్యాడ: ప్రభుత్వ న్యూ ఐటీఐ, హుందాయ్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఐటీ ఐలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మోటార్ మెకానిక్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 18 మంది విద్యార్థులకు హుందాయ్ ఇండియా లిమిటెడ్ టీపీఎస్ఎం జూనీ అక్రమ్, ట్రైనింగ్ రీజినల్ మేనేజర్ ప్రతాప్, ఐటీఐ ఐఎంసీ చైర్మన్ బాలాజీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అలాగే 15 మంది విద్యార్థులకు లక్ష్మీ హుందాయ్ జనరల్ మేనేజర్ ఎండీ ప్రసాద్, బి.బాలరాజు ఉద్యోగ నియామక పత్రాలను అంద జేశారు. మిగిలిన ముగ్గురు విద్యార్థులకు మ్యాంగో హుందాయ్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ బి.రవికు మార్, కె.ప్రవీణ్‌కుమార్ సర్వీసింగ్ సెంటర్ వద్ద నియామక పత్రాలు అందజేశారు. ఐటీఐ ప్రిన్సి పాల్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు.

సబ్సిడీ టమాటా విక్రయాలకు ఆదరణ


సీతమ్మధార రైతుబజారులో టమాటాలు విక్రయిస్తున్న రైతు


నరసింహనగర్ రైతుబజార్‌లో టమాటాల విక్రయాన్ని పరిశీలిస్తున్న ఏడీఎం యాసిన్

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజారులో శుక్ర వారం 100 కిలోల టమాటాలు విక్రయించారు. టమాటా ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యం లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా నుంచి కొనుగోలు చేసిన టమాటాలను శుక్రవారం నుంచి సీతమ్మధార రైతుబజారులో విక్రయించడం ప్రారంభించారు. 8 కౌంటర్ల ద్వారా కిలో రూ.58 చొప్పున టమాటాలు విక్ర యిస్తున్నారు. గురువారం సాయంత్రం నుంచి వర్షం కురుస్తుండటంతో వినియోగదారులు అం తగా రాకపోవడంతో వంద కిలోల వరకు టమా టా విక్రయించారు. హోల్‌సేల్ మార్కెట్‌లో కూడా కిలో టమాటా రూ.58కు లభ్యమవుతోం ది. దీంతో చిరు వ్యాపారులు హోల్‌సేల్ మార్కె ట్‌కు వెళ్తున్నారు.

టమాటా విక్రయాల పరిశీలన

సీతంపేట: నరసింహనగర్ రైతుబజార్‌లో శుక్ర వారం సబ్సిడీపై టమాటా విక్రయాలు ప్రారం భించారు. కిలో రూ.58 చొప్పున డ్వాక్రా వ్యాపా రులు విక్రయించారు. మార్కెటింగ్ శాఖ ఏడీఎం ఎస్.కె.యాసిన్ విక్రయాలను పర్యవేక్షించారు. బజార్‌లో ఏర్పాటు చేసిన 5 కౌంటర్లలో 1,300 కేజీలు విక్రయించినట్టు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.చినబాబు తెలిపారు. సబ్సిడీ విక్రయాలతో పాటు హోల్‌సేల్ మార్కెట్ నుంచి వచ్చిన సరకు కూడా కిలో రూ.58 చొప్పున పది క్వింటాలు విక్రయించినట్టు చెప్పారు. హోల్‌సేల్ మార్కె ట్‌లో కిలో రూ.68 ఉండగా, సబ్సిడీ టమాటా రైతుబజార్‌కు పెద్ద ఎత్తున రావడంతో హోల్‌సేల్ వర్తకులు ధర తగ్గించి విక్రయించారన్నారు. శనివారం కూడా సబ్సిడీపై టమాటా విక్రయిస్తా మని, 39 క్వింటాళ్లు ప్రస్తుతం బజార్‌లో అందు బాటులో ఉందన్నారు. మనిషికి రెండు కిలోల వరకు విక్రయిస్తామన్నారు.

గిరి ప్రదక్షిణకు అంతా సిద్ధం

- జీఆర్‌టీఎస్‌లో ఏర్పాట్లు పూర్తి
- ఎక్కడికక్కడ స్వచ్ఛంద సంస్థల స్టాళ్లు


పైనాపిల్‌కాలనీ వద్ద జీవీఎంసీ, దేవస్థానం వేసిన టెంట్, భక్తుల కోసం క్యూలైన్

ఆరిలోవ: సింహాచలం అప్పన్న స్వామి గిరిప్రదక్షి ణకు బీఆర్‌టీఎస్ సిద్ధమైంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు, జీవీఎంసీ అధి కారులు, సింహాచలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా మాదిరి ఈ సంవ త్సరం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణ చేసే అవకాశం ఉన్నట్లు సంబంధిత విభాగాల అధి కారులు భావించి చర్యలు చేపట్టారు. సాధారణం గా సింహాచలం తొలి పావంచా వద్ద భక్తులు కొబ్బ రికాయ కొట్టి నడక ప్రారంభించడం ఆనవాయితీ. ఇప్పుడు పైనాపిల్ కాలనీ, అడవివరం మధ్యలో కొత్తగా నిర్మించిన ఘాట్ రోడ్డు వద్ద కూడా తొలపా వంచా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కూడా స్వామికి కొబ్బరి కాయలు కొట్టి నడక ప్రారంభిం చేలా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు.

- తూర్పు నియోజకవర్గం పరిధిలో అడవివరం కూడలి నుంచి పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, చిన గదిలి, పెదగదిలి, హనుమంతవాక వరకు బీఆర్ టీఎస్ రోడ్డు సుమారు 9 కిలోమీటర్ల మేర 4 నుం చి 5 లైన్లతో ఉంది. అక్కడి నుంచి హనుమంతవాక కూడలి, విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం వరకు సింగిల్ లైన్‌లో ప్రధాన రహదారి ఉంది. జోడుగుళ్ల పాలెం నుంచి తెన్నేటి పార్కు మీదుగా అప్పుఘర్ వరకు రెండు లైన్ల బీచ్ రోడ్డు ఉంది. ఈ మార్గాల్లో జీవీఎంసీ, ఆరిలోవ పోలీసులు భక్తులు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. అడవివరం కూడలి నుంచి ముడసర్లోవ, హనుమంతవాక మీదుగా అప్పుఘర్, ఎంవీపీ కాలనీ, వెంకోజీపాలెం, హెచ్‌బీ కాలనీ వరకు జీవీఎంసీ అధికారులు భక్త లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. బీఆర్‌టీఎస్‌లో రోడ్లను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. గోతులు పడిన రహదా రులను తారు కలిపిన పిక్కతో పూడ్చారు. వెలగని విద్యుద్దీపాల స్థానంలో కొత్తవి అమర్చారు. అడవి వరం, పైనాపిల్ కాలనీ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణా పురం, ముడసర్లోవ, చినగదిలి, విమ్స్ ఆస్పత్రి, జోడుగుళ్లపాలెం, అప్పుఘర్ వద్ద తాత్కాలిక మరుగుదొడ్లను అందుబాటులో ఉంచారు. భక్తుల కోసం ప్రత్యేక అంబులెన్స్‌లు సిద్ధం చేశారు. ప్రథమ చికిత్స చేయడానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.
- బీఆర్‌టీఎస్ రోడ్డులో అడవివరం కూడలి నుంచి హనుమంతవాక వరకు, విశాలాక్షినగర్, జోడుగు ళ్లపాలెం నుంచి అప్పుఘర్ వరకు ఆరిలోవ పోలీసులు రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆయా ప్రాంతా లలో పర్యటించి ఎక్కడ ఏయే చర్యలు చేపట్టాలో ప్రణాళికలు రూపొందించారు. గురువారం రాత్రి కలెక్టర్, నగర సీపీ బీఆర్‌టీఎస్‌ను సందర్శించి కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులను ఆదేశిం చారు. ఇందులో భాగంగా హనుమంతవాక కూడ లిలో ఓ ఏసీపీ స్థాయి అధికారి, కొందరు సీఐలు, ఎస్‌ఐలతో పాటు మరో 30 మంది సిబ్బందితో విధులు నిర్వహించడానికి సన్నాహాలు చేపట్టారు. ప్రతి 100 మీటర్లకు మహిళా, పురుష కానిస్టేబుళ్లు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా ఏఆర్, లా అండ్ ఆర్డర్ పోలీసులు విధులు నిర్వహించనున్నారు.

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు


జోరు వానలో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

దాబాగార్డెన్స్: సింహగిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవస రమైన సౌకర్యాలు కల్పించాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సింహాచలం తొలి పావంచా నుంచి అడవి వరం, హనుమంతవాక, విశాలాక్షినగర్, అప్పుఘర్, ఇసుకతోట, సీతమ్మధార, మాధవధార, గోపాలపట్నం మీదుగా గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు వెళ్లే మార్గాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనా థన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స కేంద్రాలు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లపై మేయర్‌కు అదనపు కమిషనర్ విశ్వనాథన్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివా సరావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

'ఉక్కు'లో పరిస్థితులు ఆందోళనకరం


దీక్ష శిబిరంలో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

అగనంపూడి: విశాఖ ఉక్కు కర్మాగారంలో నెలకొం టున్న పరిస్థితులు ఆందోళన కల్గిస్తున్నాయని ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వి.శ్రీనివాసరావు, గంగవరం గోపీ అన్నారు. ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీల ఆధ్వర్యంలో కూర్మన్న పాలెంలో చేపట్టిన రిలే దీక్షల్లో 1254వ రోజు, శుక్ర వారం వారు మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయి ల్‌లో విలీనం చేయాలని ఏళ్ల నుంచి కోరుతున్నా ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరిస్తుండడం బాధా కరమన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా ప్రమా ణాలు, ఆర్థిక పరిస్థితి, ముడిసరకు.. ఇలా అన్ని విధాలా ఉక్కును అష్ట దిగ్బంధనం చేసి ఊపిరా డకుండా చేయడం ద్వారా 'ప్రైవేటీకరణ చేసేయండి' అని కార్మికులు, స్థానికులే చెప్పే పరిస్థితికి తీసు కువెళ్తున్నారన్నారు. ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కుయుక్తులు వేసినా విశాఖ ఉక్కును కాపాడుకుంటామన్నారు. అవసరం వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు తిరుగుబాటు చేస్తారని, అది ఎవరికీ మంచిది కాదన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేనలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెం చాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో ఎఫ్ఎండీ, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, సీఎంఈ, వీఎస్‌జీహెచ్, ప్లాంట్ డిజైన్ విభాగాల కార్మికులు పాల్గొన్నారు. దీక్షా శిబి రంలో పి.రామకృష్ణరాజు, ఎం.ఎన్.రావు, పీజీకే రాజు, మధు, మోహన్, బి.వి.రమణ, గోపాల్, చిన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలి

ఉక్కునగరం: స్టీల్ కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలని స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని నెలలుగా స్టీల్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లో యాజమాన్యం దుర్మార్గమైన వైఖరి అవలంభి స్తోందన్నారు. జీతాల చెల్లింపులో యాజమాన్యం కావాలనే జాప్యం చేస్తోందన్నారు. కార్యక్రమం లో వై.టి. దాస్, పి. శ్రీనివాసరాజు, బి. అప్పారావు, గంగాధర్, టి.వి.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

దోమల వృద్ధిని అరికడదాం


హరిజన వీధిలో నీటి నిల్వలను పరిశీలిస్తున్న మలేరియా అధికారి నగేష్

సీతంపేట: వర్షా కాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా జ్వరాలు వ్యాప్తి చెంద కుండా అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నా యక్ అన్నారు. జీవీఎంసీ 25వ వార్డు హరిజన వీధి సచివాలయం పరిధిలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే అమలు తీరును, ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇం టి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని స్థానికులకు అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ కె.ఎస్.ఎస్.రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదాయ పన్నుపై అవగాహన

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో శుక్రవారం ఆదాయ పన్నుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉక్కు పరిపాలన భవనంలోని ప్రధాన కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిం చిన కార్యక్రమంలో పన్ను వర్తింపు, సడలింపునకు సంబంధించి ఆదాయ పన్ను శాఖలో ఇటీవల జరిగిన మార్పులు, పరిణామాల గురించి ఐటీ డిప్యూటీ కమిష నర్ ఐ.మధుసూదనరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.వి.శేషగిరిరావు వివరించారు. ఈ-ఫైలింగ్ చేయడం, డిజిటలైజేషన్ ప్రక్రియ, ముందుగా పూరించిన రిటర్న్‌లలో ప్రతిబింబించే ఆర్థిక సమాచారాన్ని సేకరించడం, డేటా సేకరణ, అప్పీళ్ల దాఖలు, ఆదాయ పన్ను కార్యాలయాన్ని సందర్శించకుండా తీసుకున్న వివిధ పద్ధతుల గురించి తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సీజీఎం (ఫైనాన్స్) వి.శాంతకుమార్, ప్రాజెక్ట్స్ సీజీఎం ఇన్‌చార్జి డాక్టర్ వి.ఆర్. బాపారావు తదితరులు పాల్గొన్నారు.